క్లుప్తంగా

సేంద్రియ ఉత్పత్తులకు భారీ డిమాండ్



అమరావతి: అత్తలూరు ఆర్గానిక్ పార్మర్ ప్రొడ్యూసర్స్ అర్గనైజేషన్ ద్వారా కొన్నేళ్ల నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయాన్ని లాం వ్యవసాయ పరిశోధన స్థానం బీఎస్సీ విద్యార్థులు, సేంద్రియ వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి, ప్రకృతి వ్యవసాయం కన్సల్టెంట్ రాజేశ్వర్ బృందం మంగళవారం పరిశీలించింది. ప్రకృతి సాగు మెళకువలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి మాట్లాడారు. రానున్న రోజుల్లో సేంద్రియ వ్యవసాయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని చెప్పారు. ఎటువంటి పురుగు మందులు, రసాయన అవశేషాలు లేని కూరగాయలు, పండ్లు, పంటలకు గ్లోబల్ మార్కెట్‌లో మంచి గిరాకి ఉందన్నారు. గోశాల, సూర్య మండల న్యూట్రీ గార్డెన్, వివిధ పంటల క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భనలో అర్గనైజేషన్ ఎండీ నరేంద్ర, సీఈఓ ఆదినారాయణ, పకృతి వ్యవసాయ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.


పశుపోషణలో జాగ్రత్తలు పాటించాలి

అమరావతి: వేసవిలో సంకర జాతి ఆవుల పోషణలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశుగణాభివృద్ధి శాఖ ఏడీ వెంకట్రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని సాధ్యమైనంత వరకు నీడ ప్రదేశంలో ఉంచి, చల్లటి నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. పచ్చి మేత ఎక్కువగా అందించటం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చన్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న సమయంలో గోనె పట్టలను తడిపి ఆవులపై వేయాలన్నారు. రోజుకు 3 సార్లు పాలు పితకటం వల్ల ఆవు పొదుగుపై ఒత్తిడి పడకుండా పాల ఉత్పత్తి కూడా పెరిగే అవకాశాలున్నాయని చెప్పారు. దాణాను తడిపి అందించటం, సకాలంలో టీకాలను వేయించాలని సూచించారు.

లీజు హక్కులకు వేలం రేపు

బెల్లంకొండ: శ్రీ కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న పలు దుకాణాలు, విభాగాల లీజు హక్కులు పొందుటకు గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఈఓ గాదె రామకోటిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు విక్రయానికి రూ.20వేలు, కొబ్బరి చిప్పలు సేకరణకు రూ.10వేలు, చిత్ర పటాలు, కూల్ డ్రింక్స్ అమ్మకానికి రూ.10 వేలు, తలనీలాలు సేకరణకు రూ.10వేలు, ప్రసాదాల విక్రయానికి రూ.10 వేలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. వేలంపాటను పొందిన వారికి ఏడాది పాటు హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. వేలం పాటలలో పాల్గొనదలచిన వారు గురువారం ఉదయం 10 గంటలకు ఆలయం వద్దకు రావాలని పేర్కొన్నారు.

తెలంగాణ వాసికి తీవ్ర గాయాలు



అచ్చంపేట: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గింజుపల్లి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా, మేళ్ల చెరువు మండలం, చింతల పాలేనికి చెందిన షేక్ హుస్సేన్ బైక్‌పై తెలంగాణ నుంచి అచ్చంపేట వైపు వస్తుండగా గింజుపల్లి వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొట్టాడు. అక్కడికక్కడే కింద పడిపోగా బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి.. మెరుగైన వైద్యం కోసం సత్తెనపల్లికి అతనిని తరలించారు.

మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా



సత్తెనపల్లి: ఇరువురు మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమాలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదును మంగళవారం అందించారు. పట్టణంలోని 26వ వార్డుకు చెందిన కొండపల్లి కోటిలింగం మృతి చెందగా ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమాలో భాగంగా మట్టి ఖర్చులు కింద రూ.10 వేలు నగదును మృతుని భార్య జయంతికి అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, వార్డు కౌన్సిలర్ శిరిగిరి సీతామహాలక్ష్మి, 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, నాయకులు షేక్ జానీ, వార్డ్ అడ్మిన్ రవిరాజ్, వెల్ఫేర్ శ్రీహరి, జెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. అలాగే సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో పాలేటి బాలరాజు గుండెపోటుతో మృతి చెందగా ఆయన భార్య పాలేటి రాణికి వైఎస్సార్ బీమా లో భాగంగా మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు నగదు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పాలేటి పిచ్చయ్య, పంచాయతీ సెక్రటరీ కె రాజేష్, తదితరులు ఉన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- మళ్లీ జగనన్నే సీఎం కావాలి
- జగనన్నే మా భవిష్యత్తుకు ప్రతి గడపలోనూ ఆదరణ
- మంత్రి అంబటి రాంబాబు



ప్రజామద్దతు పుస్తకంలో లబ్ధిదారుల అభిప్రాయాలు నమోదు చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందజేసిన సంక్షేమ పథకాలతో జనం మది నిండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం పరిశీలనలో భాగంగా సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామంలో, పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం ఆయన ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబుకు లబ్ధిదారులను ఆప్యాయంగా పలుకరించారు. లబ్ధిదారులు స్పందించి మాట్లాడుతూ మేము నాలుగేళ్ళుగా ఏ నాయకులు చుట్టూ, అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేసే పని లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గతంలో ఎన్ని సార్లు దరకాస్తులు పెట్టినా పథకాలు వచ్చేవి కావు. జన్మభూమి సభలకు రమ్మని గంటల తరబడి కూర్చోబెట్టేవారు. మాకు ఇప్పుడు ఆ భాధలు లేవు. ఒకటో తారీకు వచ్చిందంటే మేము నిద్ర మంచం దిగేలోపు వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ చేతిలో పెడుతున్నాడు. జగన్ బాబు పది కాలాలాపాటు సీఎంగా ఉండాలి.ఆ ఒక్కటి చాలు మాకు అంటూ సంతృప్తికరంగా సమాధానాలు ఇచ్చారు. గత పరిపాలన తో బేరీజు వేసుకొని జగన్‌మోహన్ రెడ్డి పాలన వివరించమంటే చంద్రబాబు వద్దు ... జగనన్నే మళ్లీ సీఎం గా రావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారని మంత్రి అంబటి వివరించారు. కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలు ఏవి చూడకుండా, పైసా లంచం లేకుండా నేరుగా డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ 2.84 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇన్ని సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనంత జన్మభూమి కమిటీలతో దోపిడీకి ప్రాధాన్యమించారన్నారు. సందర్భంగా లబ్ధిదారుల అనుమతి మేరకు ఇంటి తలుపులకు, గోడలకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అతికించారు. వారి సెల్ ఫోన్‌కు స్టిక్కర్ వేసిన అనంతరం : 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమాల్లో వైఎస్ఆర్ సీపీ సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి చిలుకా జయపాల్, సచివాలయ కన్వీనర్ తేలుకుట్ల సైదారావు, దాసరి విజయ్, గాయత్రి మల్లికార్జునరావు, భట్లూరు కోటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి గోవిందమ్మ, నాయకులు పెదింటి వెంకటేశ్వర్లు (చిట్టి), జెసీ ఎస్ ఇన్‌చార్జ్ కొనతం స్వాతి, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో జగనన్న మా భవిషత్

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిషత్ అనే కార్యక్రమం గ్రామ సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, వలంటీర్లు , ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని రెడ్డిగూడెంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి , గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్ ,సర్పంచ్ షేక్ జరీనాతాజ్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ డైరెక్టర్ భాషా, సోషల్ మీడియా కో-కన్వీనర్ జానీ, వలంటీర్లు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

నకరికల్లులో...

నకరికల్లు: గ్రామ గ్రామాన జగన్నినాదం మార్మోగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి తెలిపారు. కండ్లకుంట గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ కంఠమనేని చందు, ఎంపీటీసి సభ్యురాలు బక్కా మేరీ, మాజీ సొసైటి అధ్యక్షుడు కంఠమనేని కోటయ్య, చట్టి అప్పయ్య, జంపని నాగేశ్వరరావు, గాలి చంద్రయ్య పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు మహా పుణ్యకార్యం

మంత్రి అంబటి రాంబాబు



ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ఇఫ్తార్ విందు మహా పుణ్య కార్యమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో వైఎస్ఆర్ సీపీ నాయకుడు, ముస్లిం నాయకుడు గుంటూరు జానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంగళవారం రాత్రి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటించే ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాట్లు చేయడం మహా పుణ్య కార్యమన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు మంత్రి అంబటి రాంబాబు స్వయంగా ఆహారం వడ్డించారు. ముస్లిం సోదరులందరినీ పేరు పేరునా ఆత్మీయంగా పలకరించి అలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివ ప్రసాద్, ఏపీపీ బగ్గి.నరసింహారావు, నాయకులు సదనం.హరి, వెలుగూరి.శరత్,షేక్ మౌలాలి, ఉల్లంఘుల ప్రసాద్, ముస్లింలు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగనన్నకు మద్దతుగా నిలవాలి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలుకు, సంక్షేమ పాలనకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మ పేర్కొన్నారు. మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులతో కలసి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలనను వివరించారు. 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను ఇంటి పెద్ద అనుమతితో గోడలకు అంటిచంచి.. మద్దతు తెలిపాలని కోరారు. బెల్లంకొండ ఎస్సీ కాలనీ, మాచాయపాలెం గ్రామాల్లో ఎంపీపీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చెన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఓర్చు సాంబశివరావు, వైస్ ఎంపీపీ అహ్మద్ పాషా, మండల సచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి, సిరిపురం మేస్త్రీ, మౌలాలి, చింతారెడ్డి సాయిరెడ్డి, సర్పంచ్ రామనబోయిన ఆదిగోపాలరావు, భూపాల్‌రెడ్డి, తియ్యగూర కృష్ణారెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం యూత్ ఆధ్వర్యంలో విందు



విందులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ సెల్ నాయకుడు డా.గజ్జలనాగభూషణ్‌రెడ్డి

మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల గ్రామంలో ముస్లిం యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదర, సోదరిమణులకు సెహరి(తెల్లవారు జామున) విందు ఏర్పాటు చేశారు. గత రెండేళ్ళుగా గ్రామానికి చెందిన ఎస్.కె.బి.మహబూబ్‌సుభాని, ఎస్.కె.మహబూబ్‌బాషా, గుంటూరు అబుబకర్, గుంటూరు మహబూబ్‌జాన్ లు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో ఉపవాసం ఉంటున్న వారందరికీ తెల్లవారుజామున భోజనం అందిస్తారు. వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ నాయకుడు డా.గజ్జలనాగభూషణ్‌రెడ్డి తనవంతుగా సాయం అందించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించారు.

కాలం చెల్లిన తినుబండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఫుడ్ సేఫ్టీ పల్నాడు జిల్లా అధికారి గౌస్ మొహిద్దిన్



దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్న ఫుడ్ సేఫ్టీ పల్నాడు జిల్లా అధికారి గౌస్ మొహిద్దిన్

సత్తెనపల్లి: కాలం చెల్లిన తినుబండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ పల్నాడు జిల్లా అధికారి గౌస్ మొహిద్దిన్ హెచ్చరించారు. పట్టణంలోని ద్రాక్షాయని జనరల్ స్టోర్ లో భారీగా కాలం చెల్లిన తినుబండారాలను మంగళవారం ఆయన గుర్తించారు. గుర్తించిన ప్యాకెట్లను సీజ్ చేశారు. చిన్న పిల్లలు తినే తినుబండారాలు విక్రయించే దుకాణాలపై దృష్టి పెట్టామని, అనుమతులకు విరుద్ధంగా కాలం చెల్లిన తిను బండారాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే నూనె గానుగలు, పలు షాపుల్లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న 200 వంట నూనె ప్యాకెట్లను సీజ్ చేశారు. లూజ్ ఆయిల్ విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలువురికి నోటీసులు జారీ చేశారు. ఆయనతో పాటు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలు అందించేందుకు ఎన్‌క్వాస్ తనిఖీ



వైద్యశాలను పరిశీలించి సూచనలు చేస్తున్న డాక్టర్ జితేష్

సత్తెనపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జాతీయ నాణ్యత ప్రమాణాల సూచి సర్వే (ఎన్‌క్వాస్) నిమిత్తం నాణ్యత ప్రమాణాల అంచనా కేంద్ర బృందం ప్రతినిధులు డాక్టర్ జితేష్, డాక్టర్ కవిత బృందం మంగళవారం తనిఖీలు చేపట్టారు. సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెండో రోజు మంగళవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని మౌలిక సదుపాయాల కల్పన, ఓపీలో రోగులకు అందించే ఆరోగ్య సేవలో మెరుగుదల, మందుల విభాగం, లేబరేటరీ, ఇన్ పేషెంట్ వార్డ్, లేబర్ రూమ్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరు వంటి అన్ని విభాగాలపై నాణ్యత ప్రమాణాల చెక్ లిస్టు ప్రకారం తనిఖీ చేసి నమోదు చేశారు. నివేదికలు, రోగుల సంతృప్తి స్థాయి కార్యక్రమాల ఫీడ్ బ్యాక్ వట్టి అన్ని విషయాలపై తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన పలు సూచనలను చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌క్వాస్ నిపుణులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ శివరాజు, ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.ప్రదీప్, సీహెచ్‌ఓ సీతారావమ్మ, ఎంపీహెచ్‌ఈఓ పి.వెంకట్రావు, ఖదీర్, పెండెం మణిరావు, వెంకటేశ్వర్లు, ఫార్మసిస్ట్ సత్యనారాయణ, స్టాఫ్ నర్సులు భారతి, నాగమణి, ధనలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో చప్టా



నాగవరం(క్రోసూరు): నాగవరం గ్రామం చెందిన ప్రధాన రహదారిలో లోలెవల్ చప్టా శిథిలావస్థకు చేరిందని గ్రామస్తులు చెబుతున్నారు. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ చప్టా మీదుగా నాగవరం వాసులు పొలాలకు, క్రోసూరు హసనాబాద్, దొడ్లేరు ఇతర గ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. చప్టా కింద భాగంలో పగుళ్లిచ్చి, కుంగిపోయిందని త్వరలో పూర్తిగా పడిపోయో ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చప్టా పూర్తిగా శిథిలమైతే నాగవరం గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయని చెబుతున్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు పరిశీలించి చప్టాను మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఆర్‌బీకే, హెల్త్ సెంటర్లకు నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెంలో రైతు భరోసా కేంద్రానికి, హెల్త్ సెంటర్లకు నూతన భవనాలు నిర్మించేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనలో మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ షేక్ జరీనాతాజ్‌సాదుల్లాలు పాల్గొని నవధాన్యాలు వేసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.

ఆరోపణలపై విచారణ



చంద్రాలిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తున్న టుమెన్ కమిటీ

అచ్చంపేట: కోనూరులోని చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన పల్నాడు జిల్లా కలెక్టరు లోతేటి శివశంకర్ టూ మెన్ కమిటీ వేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం జిల్లా రిజిష్టరు పి.ప్రసాదు, జిల్లా కో ఆపరేటివ్ అధికారి నాగశ్రీనివాసరావులు విచారణ చేపట్టారు. చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిర్వహణపై పలు అభియోగాలు మోపిన శాఖమూరి శ్రీనివాసరావును, స్కీము సభ్యులను సుమారు మూడు గంటలకు పైగా విచారించారు. స్కీము ఆయకట్టుదారుల నుంచి వసూలు చేసిన మొత్తాలకు లెక్కలు లేవని, ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించడంలేదని, ఎన్నికలు నిర్వహించకుండా స్కీముపై వైఎస్సార్ సీపీ నాయకులు ఆధిపత్యం చలాయిస్తున్నారని వంటి ఆరోపణలు చేశారు. అయితే స్కీము చైర్మన్ పసుపులేటి శ్రీనివాసరావు ఇటీవలనే మృతి చెందడంతో కార్యదర్శి అయిన పి.జనార్ధని ఆ బాధ్యతలను నిర్వహిస్తూ ఆయకట్టుదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సాగుభూములకు నీటిని అందిస్తున్నారని ఇది జీర్ణించుకోలేక టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చెస్తున్నారని ఆయకట్టు రైతులు కొంత మంది పేర్కొన్నారు. స్కీము నిర్వహణకు గాను రైతుల నుంచి వసూలు చేసిన ప్రతి పైసాకు లెక్కలున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్కీము కమిటీలో మొత్తం 9 మంది సభ్యులుండగా 5గురు వివిధ కారణాలతో మృతి చెందగా వారి స్థానంలో మరో 5గురిని తీసుకునేందుకు అధికారుల ఆమోదం కోరామని చెప్పారు. అభియోగం మోపిన శాఖమూరి శ్రీనివాసరావు అనే వ్యక్తి అసలు ఆయకట్టు రైతు కాదని, పలు కేసుల్లో నిందుతుడని పేర్కొన్నారు. ఇరువర్గాలకు చెందిన రైతులు సుమారు 200 మంది తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకోగా ఎలాంటి గొడవలు లేకుండా ఎస్ఐ కె.పాల్‌రవీంద్ర కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో విచారణ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఎపిఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శంకరరావు, ఏఈ సతీష్, తహసీల్దారు సీహెచ్ పద్మాదేవి పాల్గొన్నారు.

భారతీయ తొలి సామాజిక సంస్కర్త పూలే



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు



నివాళులర్పిస్తున్న చర్మకారుల సంఘం ప్రతినిధులు



కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళి

సత్తెనపల్లి: బీసీ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని తాలూకా సెంటర్ లో మంగళపూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరాని తనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు ప్రత్తిపాటి హరే కృష్ణ, వేముల ప్రసాదరావు, కంటూ వెంకట్రామయ్య, తుళ్లూరి శివరామకృష్ణ, బి.కమలాకర్, మల్లెల చిన్నప్ప, చింకా అంకమ్మరావు, చావల వెంకటేశ్వర్లు, షేక్ చిన్న షరీఫ్, సైదా టైలర్, జగన్నాధం,మార్శెట్ల చిరంజీవి, వెలదిన్ని సతీష్,పులహరి బానోజీ, గుంటూరు గోవిందు,పల్లవి సాంబశివ రావు,నందిగామ చిట్టి బాబు, మస్తాన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

■ రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు ఒంటి పులి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. మాజీ జెడ్పీటీసీ బత్తుల వెంకటస్వామి, వడ్డెర సంఘ జిల్లా నాయకులు పల్లపు ధర్మారావు, నియోజకవర్గ బీసీ చైతన్య సమితి అధ్యక్షుడు వేముల కొండయ్య, వడ్డెర సంఘ నాయకులు వల్లెపు ప్రసాదరావు, వల్లెపు రమేష్, వల్లెపు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

■ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సమాజంలో ఉన్న అంటరాని తనం, అవమానం, అత్యాచారాలకు, అసమానతలు, వివక్షతను రూపుమాపేందుకు నిరంతరం కృషిచేసిన సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రమాదేవి, మండదపు మేరీ, నాయకులు బట్లూరు కోటేశ్వరరావు, నందిగామ చిట్టిబాబు, సుస్మిత పాల్గొన్నారు.

ఛర్మకారుల సంఘం ఆధ్వర్యంలో..

క్రోసూరు: క్రోసూరు ఛర్మకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పీహెచ్‌సీ ఎదుట ఆంధ్రప్రదేశ్ ఛర్మకారుల సేవా సంఘం ప్రతినిధులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గార్లపాటి దాసు మాట్లాడారు. సాంఘిక విప్లవానికి పూలే నాంది పలికిన పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుగ్గి ప్రభు దాసు, పెదకూరపాడు నియోజక వర్గ కన్వీనర్ చిలక భాస్కరరావు, సంఘం మండల అధ్యక్షుడు చిలక దాసయ్య, ఉపాధ్యక్షుడు కంభంపాటి నాగయ్య, ప్రధాన కార్యదర్శి కిన్నెరం వెంకటేశ్వర్లు, చిలకా రవికుమార్ పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు పూలే కృషి

అమరావతి: కుల వ్యవస్థ నిర్మూలనకు, వెనుకబడిన కులాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే అని సీపీఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. మంళవారం స్థానిక పాత లారీ ఆఫీసు సెంటరులో మండల కేవీపీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సూరిబాబు మాట్లాడుతూ నిమ్న జాతుల అభ్యున్నతికి జ్యోతిరావ్ పూలే సేవలు మరువలేనివన్నారు. జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ సభ్యులు సుబ్రహ్మణ్యం, మొహిద్దీన్ వలి, మురారి, సుబ్బారావు, శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు. లేమల్లె గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం, బీసీ సేన ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు బంధం రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీరుసాహెబ్, గోవర్ధన్, శంకర్, నాయక్, శ్రీను, నిబద్ధి పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే

రాజుపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి సర్పంచ్ పులిబండ్ల అశోక్, డీబీఆర్‌సీ ఏరియా కో-ఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం, సూపరింటెంట్ రమేస్‌బాబులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఎస్ రమేష్‌బాబు, ఏఈ నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు , సిబ్బంది పాల్గొన్నారు.

ముప్పాళ్ళ: మండలంలోని పలు గ్రామాల్లో, తహసీల్దార్ కార్యాలయం, గ్రామసచివాలయంలోను మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. తహసీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు



జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నేతల నివాళి